## యుగ పురుషుడు

# శ్రీ గురు గోబింద సింగ్



కాటూరు రవీంద్ర త్రివిక్రమ్

# యుగ పురుషుడు

# శ్రీ గురు గోబింద్ సింగ్

రచయిత

**కాటూరు రవీంద్ర త్రివిక్రమ్**

M.A., LL.B., C.A.I.I.B., D.S.M.

41-16-42, కాటూరు వారి వీధి, నల్లగేటు డౌన్,

కృష్ణలంక, విజయవాడ-520 013

(M) 9849568901 / 8330968901

**యుగ పురుషుడు శ్రీ గురు గోబింద సింగ్**
**YUGA PURUSHUDU SRI GURU GOBIND SINGH**


**కాటూరు రవీంద్ర త్రివిక్రమ్**
By: **Katuru Ravindra Trivikram**
**హైకోర్టు లాయరు** M.A., LL.B., C.A.I.I.B., D.S.M.
A.P. High Court Advocate
(M) 09849568901 / 08330968901



© *creative Narration:* Author (K.R.TRIVIKRAM)
All rights reserved.
No reproduction in any form without written
permission of publisher and Author.



*First Published :* 2014

*Publishers :*
**GGS Foundation**
**గురు గోబింద సింగ్ ఫౌండేషన్**
**విజయవాడ.**

**ప్రతులకు** / *For Copies :*
**సర్దార్ హర్విందర్ సింగ్ (పింకీ)**
(M) 09393993000 / 09393995000
మరియు అన్ని ప్రముఖ పుస్తక విక్రయ కేంద్రాలు

**D.T.P. :**
SRI SAI GRAPHICS
VIJAYAWADA-10.
Ph. : 0866-6661715

**వెల** / Price : Rs. **100/-**

(ఈ గ్రంథరచనలో ముఖ్యంగా హరీష్ ధిల్లన్, కల్నల్ రవి బత్రాల రచనలు ఉపకరించాయి. వారికి రచయిత కృతజ్ఞుడు.)



# యుగ పురుషుడు

# శ్రీ గురు గోబింద సింగ్

**- కాటూరు రవీంద్ర త్రివిక్రమ్**

ప్రపంచ చరిత్రలో గురు గోబింద సింగ్‌తో పోల్చదగిన సద్గురువు, మహా యోధుడు మరొకరు లేరని నిస్సంకోచంగా చెప్పవచ్చు.

భారతదేశం విదేశీ దండ యాత్రలకు గురి కాబడుతున్న తొలి దశను, బాబర్ సైనికుల కిరాతకాలను పరమ పూజ్యులు, తొలి గురువు నానక్ దేవ్ స్వయంగా వీక్షించి, ఎంతో కలత చెందారు. స్త్రీలు, పసి పిల్లలు, వృద్ధులనే కనికరం లేకుండా ముష్కర సేనలు దారుణ మారణ కాండను, అత్యాచారాలను యధేచ్ఛగా చేశారు.

శ్రీ గురు నానక్ దేవ్‌ని చెరసాలలో బంధించటం జరిగింది. ఆయన ఎప్పుడూ 'ఆనందోబ్రహ్మ' స్థితిలో, దైవంతో గట్టి అనుబంధం కలిగి ఉండేవారు. దైవ వాణిని వింటూ, గానం చేసేవారు. అవన్నీ దైవ సందేశాలే!

శ్రీ గురు నానక్ దేవ్ కుల మతాలకు అతీతమైన, అత్యున్నతమైన, అంతవరకూ ప్రపంచంలో ఏ గురువూ ఎప్పుడూ చెప్పని భగవాన్ ధర్మాన్ని ప్రబోధించారు. అదే శిఖ్ఖు ధర్మానికి గట్టి పునాది వేసింది.

శ్రీ గురు నానక్ దేవ్ ఆధ్యాత్మిక జ్యోతి ఆయనతో సహా పదిమంది శిఖ్ఖు సద్గురువులలో ప్రభవిల్లింది. పరమాత్మ భారతదేశంలో దశావతారాలుగా అవతరించి నట్లే, శిఖ్ఖు గురువులు పదిమంది అవతరించారు. శిఖ్ఖు ధర్మాన్ని ప్రపంచ వ్యాప్తం చేశారు.

అందరూ మహాత్ములే. అనితర సాధ్యమైన త్యాగాలు శిఖ్ఖు గురువులు, వారి శిష్యులు చేయటం చరిత్ర గతినే మార్చి వేసింది. జీసస్ త్యాగంతో పోలిస్తే ఏమీ తగ్గకుండా, ఒక విధంగా అంతకన్నా కఠినాతి కఠినమైన శిక్షలను శిఖ్ఖు గురువులు ఎలాంటి భయం, ఆందోళన లేకుండా స్వీకరించారు. గురువులను వారి శిష్యులు అనుసరించారు. అదే రీతిలో త్యాగాలు చేసారు.

శిఖ్ఖు ధర్మంలో జాతి, మత, కుల భేదాలకు చోటులేదు.

ఎవరైనా శిఖ్ఖు ధర్మంలో చేరవచ్చు.

అయితే, పవిత్రంగా, ధర్మదీక్ష కలిగి, క్రమ శిక్షణ పాటిస్తూ జీవనం సాగించ వలసి ఉంటుంది.

1964 సం॥ములో నేను కాన్పూరు (Air Force) లో ఉన్న కాలంలో సాహిబ్ సింగ్ అనే శిఖ్ఖు మిత్రుడి ద్వారా నాకు శిఖ్ఖు ధర్మంతో పరిచయం ఏర్పడింది. నా భావాలకు చాలా దగ్గరగా ఉన్నదని పించింది. శిఖ్ఖు గురువుల చరిత్రలు చదివితే వారి త్యాగాలకు కన్నీరు జలజల రాలింది. రోమరోమమూ ఉత్తేజితమైంది. నాకే కాదు. శిఖ్ఖు గురువుల చరిత్రలు ఎవరు చదివినా ఇలాంటి అనుభూతే కలుగుతుంది.

**“గురు గోబింద్ సింగ్‌ని నా హీరో”గా భావిస్తాను.** ఆయన చిత్రం చూస్తేనే మనసు శక్తిమంత మౌతుంది. ప్రపంచానికి ‘ఖాల్సాపంథ్’ ద్వారా ప్రస్తుత శిఖ్ఖు సోదరుల రూపధారణను పరిచయం చేసిన మహాత్ముడు శ్రీ గురు గోబింద్ సింగ్.

శిఖ్ఖు గురువుల పవిత్ర చరిత్రను దేశ ప్రజలందరూ క్షుణ్ణంగా తెలుసుకు తీరాలి. LKG నుండీ PG వరకు వివిధ స్థాయిల్లో శిఖ్ఖు గురువుల గురించిన వివరణాత్మక గాథలు పాఠ్య గ్రంథాలలో ఉండి తీరాలి. అవి అనాయాసంగా దేశభక్తిని, ధర్మ దీక్షను అందరిలో ఉజ్వలంగా ప్రజ్వలింపజేస్తాయి. సందేహం లేదు.

గతంగతః. కనీసం ఇప్పటి కయినా ఈ ప్రయత్నం ప్రారంభించాలి. ఈ పవిత్ర జ్ఞాన యజ్ఞంలో నా వంతు సహకారం పూర్తిగా చేయగలను.

శిఖ్ఖు ధర్మ ప్రచారం అంటే, మనుషుల్లోని పిశాచాలను, రాక్షసుల్నీ తరిమి వెయ్యటం. ధార్మిక సమాజ నిర్మాణానికి దోహదం చెయ్యటం. ఈ పవిత్ర కార్యంలో నిమగ్నులై, నా రచనలకు ప్రోత్సాహ మిస్తున్న శ్రీమతి కులదీప్‌కౌర్, సర్దార్ హర్‌విందర్ సింగ్ పింకీ, సర్దార్ పరమ్‌జీత్ సింగ్ ప్రభృతులకు నా మనఃపూర్వక ధన్యవాదాలు.

## నా హేమకుండ్ సాహెబ్ యాత్ర :

సోదరులు సర్దార్ పరంజీత్‌సింగ్, హర్‌విందర్ సింగ్ పింకీల సౌజన్యంతో నేను స్థానిక శిఖ్ఖు కుటుంబాల వారితో కలిసి అతిపవిత్రమైన, హిమాలయాల శిఖరాల్లో ఉన్న 'హేమకుండ్ సాహెబ్' యాత్ర చేయటం ఒక జీవితకాల స్మృతి. యాత్ర పొడుగునా పింకీతో సహా, శిఖ్ఖు కుటుంబాల వారు నా పట్ల ఎంతో ఆత్మీయతను చూపారు. అందుకు వారికి సదా కృతజ్ఞుణ్ణి.

'హేమకుండ్ సాహెబ్'కి ముందు మజిలీలో అర్ధరాత్రి పదేళ్ళ శిఖ్ఖు బాలుడి దివ్యదేహాన్ని, మూసి ఉన్న తలుపులోంచి నా గదిలోకి రావటం, నిమీలిత నేత్రాలతో చూశాను. అప్రయత్నంగా చేతులు ఆహ్వాన పూరితంగా చాచాను. వేగంగా వచ్చి నన్ను హత్తుకొన్నాడు. కొద్ది క్షణాల తర్వాత, ఈ సంఘటన వెంటనే నా పక్క బెడ్ మీద ఉన్న మిత్రుడు ఆంజనేయులు గారికి (కొన్ని శిఖ్ఖు గ్రంథాల అనువాదాలు చేశాడు) చెప్పాను. పింకీ గారికి కూడా చెప్పాను. ఇది అక్షర సత్యం. ఇంతకంటే అధికంగా చెప్పను. కానీ, అది శ్రీ గురు గోబింద్ సింగ్‌జీ ఇచ్చిన గొప్ప ఆధ్యాత్మిక అనుభూతి అని నా గట్టి నమ్మకం.

శిఖ్ఖుధర్మం మన దేశీయమైన పవిత్రమైన అద్భుత ధర్మం. సమత్వానికి ప్రతీక. ఈ చరిత్రలు మనందరం చదివి తరించాల్సిన అవసరాన్ని కనీసం ఆలస్యంగానయినా గుర్తించాలి. మనం చదవటమే కాదు. మన ఆత్మీయుల చేత చదివించాలి. ఈ ధర్మం గురించి విస్తృతంగా చర్చించాలి.

పాఠకుల స్పందనని స్వాగతిస్తున్నాను.

## THE SPIRIT OF SIKHISM

He who chooses the lover's role must also choose to walk through death. - GURU NANAK

He alone is wise, O Nanak, who fears not another, nor make others afraid. - GURU TEGH BAHADUR

GURU GOBIND SINGH SAID....
I am exalted, becuase ye, O people have exalted me...

Blessed is he who even when he wars keeps GOD in his heart...

When there is no other course open to man, it is but righteous to unsheath the sword...

The Master of the earth, Emancipator ,Compassionate, Infinite, The Destroyer, The doer, with out a name, with out desire.

"Lo, a man is born amongst men chivalrous, unfathhomable, singular, unique and He is GURU GOBIND SINGH."

"Great is Gobind Singh who's the Guru and disciple rolled into one."

- BHAI GURDAS SINGH

"O death, thou terrifiest everyone, not me, who's filled with utter joy at thy sight."

- KABIR



*"దుష్టులను నాశనం చేయటానికి*
*శిఖ్ఖు పవిత్రధర్మాన్ని వ్యాప్తి చేయటానికి నేను జన్మించాను"*
*- శ్రీ గురు గోబింద సింగ్*

# ఆనందపూర్ ముట్టడి

**ద**ట్టమైన ధూళి మేఘాలతో యుద్ధరంగం నిండిపోయింది. మొఘల్ సేనాపతులు పైండేఖాన్, దీన్‌బేగ్‌ల నేతృత్వంలో పదివేలమంది సైనికులు, పర్వత ప్రాంతాలకు చెందిన రాజాల నాయకత్వంలో గల వేలాది సైనికులతో కలిసి, ఆనందపూర్ కోటమీద దాడికి ముందుకు సాగుతున్నారు.

గూఢాచారుల ద్వారా గురు గోబింద సింగ్‌కి తుఫానులాగా విరుచుకు పడబోతున్న శత్రువుల కదలికల గురించి ఎప్పటి కప్పుడు తెలుస్తూనే ఉంది.

కొంతకాలం క్రితమే పర్వత రాజాల కుట్రలను గురువు తిప్పికొట్టాడు. ఆనందపూర్ కోటను వదలి వెళ్ళటమో లేక విధేయతతో కప్పం చెల్లిస్తూ శాంతిగా జీవించటమో నిర్ణయించు కోమని వారు గురువుకి వర్తమానం పంపారు. గురువు వారి ప్రతిపాదనలను గట్టిగా తిరస్కరించాడు. "నా తండ్రి తేగ్ బహాదూర్ ఆనందపూర్‌ని ధనంతో కొన్నారు. కాబట్టి, ఎలాంటి కప్పమూ కట్టే ప్రసక్తిలే" దన్నాడు.

పర్వత ప్రాంత రాజాలు ఆగ్రహం చెందారు. అంత కంతకు బలపడుతున్న గురు గోబింద సింగ్‌ని అణిచి వెయ్యకపోతే ఎప్పటికైనా ప్రమాదమేనని, మొఘల్ చక్రవర్తి ఔరంగజేబుని సహాయం అర్థించారు. తమ సైన్యం ఖర్చులు భరిస్తే సహాయం చేస్తామని చక్రవర్తి బదులు ఇచ్చాడు. రాజాలు అంగీకరించారు.

ఇప్పుడు మొఘల్ సైన్యాలతో కలిసి, పర్వత రాజాల సైన్యాలు యుద్ధోన్మాదంతో ఆనందపూర్ ముట్టడికి ముందుకు సాగుతున్నాయి.

గురు గోబింద సింగ్ తన సైన్యాన్ని యుద్ధానికి సిద్ధం చేశాడు. శిఖ్ఖుధర్మంలో మొదటి ఖాల్సాలు అయిన పంచప్యారీలను (వీరి వివరాలు తర్వాత చెప్పబడతాయి) అయిదు విభాగాల సేనలకు సేనాపతులుగా గురువు నియమించాడు. స్వయంగా సేనాముఖంలో ముందుండి యుద్ధం చెయ్యటానికి గురువు సిద్ధమయ్యాడు.

శత్రువులు తమ సేనలను ఉత్తేజ పరచటానికి అది పవిత్ర 'మతయుద్ధం'గా వివరించినా, దాని ప్రభావం పెద్దగా కనిపించ లేదు. అప్పుడు పైండేఖాన్ పెద్దగా అరుస్తూ, గురు గోబింద సింగ్‌కి ధైర్యముంటే నేరుగా తనతో తలపడమని సవాల్ చేశాడు.

వెంటనే గురువు తన గుర్రాన్ని ముందుకు ఉరికించి, అతని కెదురుగా ఆగి "నేను గురు గోబింద్ సింగ్‌ని. నీ లెక్క సరి చూడటానికి వచ్చాను" అని గర్జించాడు.

"అయితే లెక్కలు సరి చూసుకొందాం. ముందుగా నువ్వే దాడి చెయ్యి. ఆనక విచారించాల్సిన పని ఉండదు" అన్నాడు ఖాన్ గర్వంగా.

గురువు మందహాసం చేశాడు.

"మొదట దాడి చెయ్యటం మా సంప్రదాయం కాదు. దురాక్రమణకి వచ్చింది నువ్వు. కాబట్టి, మొదటి అవకాశం నీకే ఇస్తున్నాను".

ఆ మాటలు విన్న పైండేఖాన్, వేగంగా గురువు చుట్టూ తన గుర్రాన్ని తిప్పి, కత్తితో దాడి చెయ్యటానికి ఎంతో ప్రయత్నించాడు. కానీ, గురువు మెరుపువేగంతో ప్రతి ప్రయత్నాన్ని విఫలం చేశాడు. ఖాన్ అప్పుడు నిస్సహాయతతో గురువు మీదకి ఒక బాణం వదిలాడు. అది గురువు చెవి ప్రక్క నుండి దూసుకుపోయింది.

గురువు హేళనగా "ఆహాఁ..... ఏమి గురి!" అన్నాడు.

ఉక్రోషంతో ఖాన్ మరొక బాణం ప్రయోగించాడు.

అదీ గురి తప్పింది.

దాంతో ఖాన్ వెనక్కి తగ్గాడు.

"నాక్కూడా అవకాశం ఇవ్వు" అంటూ గురువు బాణం ఎక్కుబెట్టి, కవచంలో ఆచ్ఛాదన లేని అతని చెవికేసి కొట్టాడు. బాణం మహా వేగంతో దూసుకు పోయి ఖాన్‌ని చావు దెబ్బ కొట్టింది. అతడు గుర్రం వీపు మీదకి విరుచుకు పడిపోయాడు. క్షణాల్లో ప్రాణాలు విడిచాడు.

ఇప్పుడు రెండవ సేనాపతి దీన్‌బేగ్ రంగంలోకి దిగాడు. తీవ్రంగా యుద్ధం జరిగింది. శిఖ్ఖుల ధాటికి తట్టుకోలేక పర్వత రాజుల సేనలు పలాయనం బాటపట్టాయి.

దీన్‌బేగ్ నాయకత్వంలో మొఘల్ సేనలు నిస్పృహగా, మరోదారి లేనట్టు గురువు సేనలతో పోరాడాయి. సేనాపతి దీన్‌బేగ్ గురువు బాణం దెబ్బలకి తీవ్రంగా గాయపడ్డాడు. గెలిచే అవకాశాలు కనిపించక దీన్‌బేగ్ తన సేనలతో రణరంగం నుండీ పారిపోసాగాడు. శిఖ్ఖు సేనలు వారిని చాలా దూరం వెంటాడి **'రోపడ్'** దాకా తరిమికొట్టాయి. గురువు అంతటితో వారిని విడిచిపెట్టమని ఆదేశించాడు. యుద్ధరంగంలో శత్రువులు వదలివెళ్ళిన అపారమైన సామాగ్రిని శిఖ్ఖులు స్వాధీనం చేసుకున్నారు. **ఈ నిర్ణయాత్మక విజయం శిఖ్ఖులను ఎంతో ఉత్తేజితులను చేసింది.**

**"ఇక్ ఓంకార్**

సత్‌నామ్

కర్తా పురుఖ్

నిర్‌భయ్, నిర్‌వైర్

అకాల్‌మూరత్, అజూనీ, సైభంగ్, గురుప్రసాద్"

(ఒకే ఓంకారము, సత్యనామము, కర్త, పురుషుడు, నిర్భయుడు, నిర్వైరి, అకాలమూర్తి, అజుడు, స్వయంభువు, గురుప్రసాదుడు)

"ఆద్ సచ్

జుగాద్ సచ్

హైభీ సచ్

నానక్ హోసీ భీ సచ్"

(ఆది సత్యము. యుగాది సత్యము. ఉన్నది సత్యము. నానక్ ఉండేది సత్యము)

ప్రాతఃకాలపు వెలుగులు క్రమంగా విస్తరిస్తుండగా శిఖ్ఖులు 'వాహెగురు' (పరమాత్మ) ప్రార్ధనలో నిమగ్నమై ఉన్నారు.

గురువు నిమీలిత నేత్రాలతో దీర్ఘ ధ్యానంలో ఉన్నాడు.

ఆయన మొహంలో దివ్య తేజస్సు తాండవిస్తోంది.

కాస్త దూరంలో పంచ ప్యారీలు కూడా ధ్యాన నిమగ్నులై ఉన్నారు. వారే భాయిలు దయాసింగ్‌జీ, ధరమ్‌సింగ్‌జీ, హిమ్మత్‌సింగ్‌జీ, మొహకమ్‌సింగ్‌జీ, సాహెబ్‌సింగ్‌జీ.

ఇప్పుడు పంచ్‌ప్యారీల కథ తెలుసుకొందాం.

**1699వ సం॥ము.**

వైశాఖ మాసం తొలిరోజు.

మధ్య వసంత కాలం.

హిందువుల నూతన సంవత్సరాది.

గురు గోబింద సింగ్ ఆ ముందు రాత్రంతా తీవ్రంగా భారతదేశ భవితవ్యం గురించి ఆలోచించాడు.

మొగలాయిల ప్రాబల్యం రోజురోజుకీ పెరిగి పోతోంది.

లక్షలాది మంది హిందువుల్ని బలవంతంగా ముసల్మానులుగా మారుస్తున్నారు. భారతదేశ శిరోభూషణమైన కాశ్మీరులో మొగలాయిలు అత్యధిక శాతం హిందువుల్ని ఇస్లాంలోకి మార్చివేశారు. బ్రాహ్మణులు దిక్కుతోచక తన తండ్రి గురు తేగ్ బహదూర్‌ని రక్షించమని ప్రార్థించారు.

గురువు అభయమిచ్చాడు.

“మా గురువు తేగ్ బహదూర్‌ని ఇస్లాంలోకి మారిస్తే మేము మారతామని మొఘల్ గవర్నరుకి చెప్పండి” అని వారికి సలహా ఇచ్చాడు.

వారు అలాగే చెప్పారు.

ఫలితంగా గురు తేగ్ బహదూర్‌ని ఔరంగజేబు చిత్రహింసలు పాలుజేసాడు. అయినా గురువు వారికి లొంగలేదు. మత మార్పిడికి అంగీకరించ లేదు.

పర్యవసానంగా గురుతేగ్ బహదూర్‌కి మరణశిక్ష విధించ బడింది. ఢిల్లీ చాందినీ చౌక్‌లో శిక్ష అమలు చేయబడింది.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Yuga+Purushudu+Sri+Guru+Gobind+Singh**

* * *